లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

శ్రీకాకుళం అర్బన్ : ఈ నెల 9వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ విజయవంతం కావాలంటే న్యాయవాదుల పాత్ర కీలకమైందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. అదాలత్ విజయవంతం కోసం న్యాయవాదులతో శ్రీకాకుళం జిల్లా బార్ అసోసియేషన్లో మంగళవారం సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో మాట్లాడుతూ న్యాయవాదులందరూ జాతీయ లోక్ అదాలత్ కు సహకరించాలని, జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయటానికి న్యాయవాదుల పాత్ర చాలా కీలకమైనదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లాలోని జిల్లా అదనపు న్యాయమూర్తులు శ్రీదేవి, ఫణి కుమార్, భాస్కరరావు, సీనియర్ సివిల్ జడ్జ్ అనురాధ, కార్యదర్శి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సీనియర్ సివిల్ జడ్జి ఆర్ సన్యాసినాయుడు మెజిస్ట్రేట్లు శ్రీకాకుళం బార్ ప్రెసిడెంట్ ఎన్ని సూర్యారావు, స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ గేదెల వాసుదేవరావు శ్రీకాకుళం బార్ సెక్రెటరీ పొన్నాడ రాము, సీనియర్ న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సెప్టెంబరు రెండో వారంలోకి ప్రవేశిస్తున్నా జిల్లా ఖరీఫ్ సాగు అసంపూర్ణంగానే ఉంది. జిల్లాను వర్షాభావ పరిస్థితులు వెంటాడుతూనే ఉన్నాయి. ప్రస్తుత సీజన్‌లో జూలై మినహా జూన్, ఆగస్టు నెలల్లో వర్షపాతం లోటు తీవ్రంగానే ఉంది. ఈ నెల మొదటి ఐదు రోజులు గడిచినా చెప్పకోతగ్గ వర్షాలు నమోదు కాలేదు. బంగాళాఖాతంలో అల్పపీడనం, ఉపరితల ఆవర్తనం వార్తలతో పుష్కలంగా వర్షాలు పడతాయని భావించిన రైతులకు నిరాశే మిగిలింది. వర్షాలు లేక ఒక వైపు, ఎండ వేడిమి మరో పక్క ఎక్కువగా ఉండటంతో పొలాలు నెర్రలు దేరుతున్నాయి. పంటలను కాపాడుకునేందుకు రైతులు నానా పాట్లుపడుతున్నారు. చెరువులు, బావుల ద్వారా మోటర్లతో నీటిని తోడి పొలాలను తడుపుతున్నారు.

బూర్జ మండలం నీలాదేవిపురంలో ఎండిన పొలాన్ని చూపుతున్న రైతు

సాగు అసంపూర్ణమే

- జిల్లాను వెంటాడుతున్న వర్షాభావ పరిస్థితులు
- 84 శాతం మాత్రమే పంటలు వేయగలిగిన రైతులు
- వర్షపాత లోటు జాబితాలో ఎనిమిది మండలాలు
- పలాస డివిజన్‌లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు

వర్షపాతం వివరాలు ఇలా (మి.మీ.లో)

నెల	సాధారణం	కురిసింది
జూన్	134.9	69.6
జులై	184.4	319.8
ఆగస్టు	128.6	181.9

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్‌లో అన్ని రకాల పంటలు కలిపి 4 లక్షల 37 వేల 165 ఎకరాల సాగు లక్ష్యంగా నిర్ధేశించుకోగా, 3,67,643 ఎకరాల్లో (84 శాతం) పంటలు వేశారు. వరి పంటను 3,98,750 ఎకరాల్లో వేస్తారని అంచనా వేయగా ఇప్పటివరకు 3,39,588 ఎకరాల్లో (85శాతం) సాగైంది. మొక్కజొన్న పంటను ఈ సంవత్సరం 26,375 ఎకరాల విస్తీర్ణం వేయాలని అనుకోగా 23593 ఎకరాల్లో (89శాతం) వేశారు. పత్తి పంటను 4620 ఎకరాల్లో వేయాలనుకోగా, 2,675 (58 శాతం) మేర వేశారు. చెరుకు పంటను 4,550 ఎకరాల మేర వేస్తారని అంచనా వేయగా, 1320 ఎకరాలు (29 శాతం) మేర వేశారు. కందులు 335 ఎకరాల్లో వేయాలని లక్ష్యంగా నిర్ధేశించుకోగా, ఇప్పటివరకు 93 ఎకరాలు (28 శాతం) మేర సాగవుతోంది. వేరుశనగ 1333 ఎకరాల మేర సాగు లక్ష్యం కాగా, ప్రస్తుతం 273 ఎకరాల్లో (20 శాతం) వేశారు. ప్రస్తుత ఖరీఫ్‌లో 253 ఎకరాల్లో పెసలు వేయాలని లక్ష్యంగా నిర్ణయించగా, 13 ఎకరాలు (ఐదు శాతం), మినుములు 273 ఎకరాల్లో రైతులు విత్తనాలు వేస్తారని అంచనా వేయగా, ఇప్పటివరకు పది (నాలుగు శాతం) ఎకరాల్లోనే వేయగలిగారు.

ఎనిమిది మండలాల్లో లోటు వర్షపాతం

ఖరీఫ్ మొదటి, రెండు నెలల్లో వర్షాలు పెద్దగా పడకపోయినా ఆగస్టులో కురుస్తాయని అంతా భావించారు. అయితే ఆగస్టులోనూ లోటు వర్షపాతమే కొనసాగింది. ఆగస్టులో సాధారణ వర్షపాతం 181.9 మి.మీగా ఉండగా, 128.6 మి.మీ వర్షం మాత్రమే కురిసింది. 29.3 శాతం లోటు వర్షపాతం నమోదయింది. ఖరీఫ్ ప్రారంభం నుంచి మంగళవారం వరకు పరిశీలిస్తే స్వల్ప లోటు కనిపిస్తోంది. ఈ కాలానికి 533.8 మి.మీ వర్షం కురవాల్సి ఉండగా, 532.1 మి.మీ వర్షం పడింది. వర్షపాతం లోటు 0.3 శాతంగా నమోదయింది. 13 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదు కాగా, ఎనిమిది మండలాల్లో ఇంకా వర్షపాతం లోటు కనిపిస్తోంది. తొమ్మిది మండలాల్లో అధిక వర్షం కురిసినట్లు నమోదయింది. మొత్తం మీద జూలై ప్రారంభంలో తీవ్ర వర్షపాతం లోటులో ఉన్న సోంపేట మండలం కొంత మేర వర్షాభావ పరిస్థితుల నుంచి గట్టెక్కింది.

పలాస డివిజన్‌లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు

జిల్లాలో ఉన్న మూడు డివిజన్లల్లో ఖరీఫ్ ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు వర్షాల పరిస్థితిని పరిశీలిస్తే పలాస డివిజన్‌లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. టెక్కలి, శ్రీకాకుళం డివిజన్లలో పరిస్థితులు కొంత ఆశాజనకంగా ఉన్నాయి.

పలాస డివిజన్ పరిధిలోని ఎనిమిది మండలాల్లో కలిపి సాధారణంగా 558.4 మి.మీ వర్షం కురవాల్సి ఉండగా, 388.2 మి.మీ వర్షం పడింది. డివిజన్‌లో 30.5 శాతం మేర వర్షపాతం లోటు కనిపిస్తోంది. టెక్కలి డివిజన్‌లోని తొమ్మిది మండలాల్లో సాధారణ వర్షపాతం 576.9 మి.మీగా ఉండగా, మంగళవారం వరకు 662.3 మి.మీ వర్షం కురిసింది. 14.8 శాతం అదనంగా వర్షపాతం నమోదయింది. శ్రీకాకుళం డివిజన్‌లోని 13 మండలాల్లో సాధారణ వర్షపాతం 488.7 మి.మీగా, ఉండగా ఇప్పటివరకు 530.5 మి.మీ వర్షం కురిసింది. డివిజన్‌లో 8.6 శాతం అదనంగా వర్షపాతం నమోదయింది.

చివరి వరకూ ప్రయత్నించి...

- వరి పంటను కాపాడుకోవాలనే తపనతో..
- చెరువులో మునిగి తండ్రీ కూతుళ్ల మృతి
- పోతునాయుడుపేటలో విషాదం

వాడిపోతున్న వరి పైరును కాపాడుకోవాలన్న తాపత్రయం ఆ తండ్రీ కూతుళ్లకు శాపమైంది. వరి పైరుకు నీరు పెట్టే క్రమంలో చెరువులోకి దిగిన తండ్రి మునిగిపోవడం గమనించి కాపాడేందుకు వెళ్లిన కూతురు చివరి వరకు ప్రయత్నించి తాను తనువు చాలించింది. దీంతో తండ్రీ కూతుళ్ల మృతితో ఆ కుటుంబం గుండె చెరువైంది. వారి రోధనల ధార వరదైంది.

ప్రజాశక్తి- నౌపడ

సంతబొమ్మాళి మండలం హనుమంతు నాయుడుపేట పంచాయతీ పోతునాయుడుపేట గ్రామానికి చెందిన మిత్తాన కామేశ్వరరావు (66) పొలం కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. ఇటీవల కాలంలో వర్షాలు లేకపోవడంతో పైరు ఎండిపోవడం గమనించి సమీపంలోని చెరువులో ఉన్న నీరు ఇంజిన్ ద్వారా పొలంలో తోడెందుకు మంగళవారం మధ్యాహ్నం పొలానికి బయలుదేరాడు. అదే గ్రామంలో ఉంటున్న కామేశ్వరరావు చిన్న కుమార్తె గిన్ని రాజేశ్వరి (46) తండ్రికి సాయం చేసేందుకు తోడుగా వెళ్లింది. అనంతరం ఇంజిన్ గట్టుపై పెట్టి పైపు నీటిలో ఉంచేందుకు చెరువులో దిగిన కామేశ్వరరావు కాళ్లకి చెరువులో ఉన్న తీగలు చుట్టుకోవడంతో నీటిలో మునిగిపోయాడు. ఇది గమంచిన కుమార్తె రాజేశ్వరి తండ్రిని కాపాడేందుకు చెరువులో దిగింది. తన శాయశక్తులా ప్రయత్నించినా చెరువు లోతు ఎక్కువగా ఉండడం, విపరీతంగా ఉన్న తీగలు కాళ్లకు చుట్టుకోవడంతో తండ్రి ప్రాణాలు కాపాడేందుకు ఆ కూతురు చివరి వరకూ ప్రయత్నించి తండ్రితో పాటు తానూ తనువు చాలించింది. తండ్రీ కూతుళ్లు ఎంతసేపటికీ ఇంటికి రాకపోవడంతో కామేశ్వరరావు భార్య అనుసూయమ్మ గ్రామస్తులను వెంటబెట్టుకుని పొలంలో గాలించేసరికి చెరువులో ఇద్దరి మృతదేహాలు వెలికితీశారు. ఘటన స్థలానికి చేరుకున్న నౌపడ ఎస్ఐ కిషోర్ వర్మ శవపంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను టెక్కలి ఏరియా ఆస్పత్రికి తరలించారు. కామేశ్వరరావుకి భార్య అనుసూయమ్మ, నలుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆమెకు కుమారులు మధు, రవితేజ ఉన్నారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు మృత్యువాత చెందడంతో పోతు నాయుడుపేటలో విషాదం నెలకొంది. పైరు కాపాడేందుకు వెళ్లి తండ్రీ కూతుళ ప్రాణాలు కోల్పోవడంతో పోతునాయుడుపేటలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఎస్ఐ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోదిస్తున్న కుటుంబ సభ్యులు

11న 'మహా రాయబారం'

- జీడికి రూ.16 వేలు మద్దతు ధర ప్రకటించాలి
- రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

జీడి పక్కలు 80 కేజీల బస్తాకు రూ.16 వేలు చెల్లించాలని, రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ... 11న ప్రజాసంఘాల ఆధ్వర్యాన కలెక్టరేట్ వద్ద మహా రాయబారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎపి రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మోహనరావు తెలిపారు. నగరంలోని యూటియఫ్ కార్యాలయంలో ఎపి జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్ అధ్యక్షతన ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీడి పిక్కలు ధర పాతాలముకు పోతుంటే... జీడిపప్పు ధర ఆకాశాన్ని తాకుతున్నదని అన్నారు. దీనికి ప్రభుత్వం కారణం కాదా? అని ప్రశ్నించారు. 2019లో 80 కేజీలు జీడి పిక్కలబస్తా రూ.14 వేలు ఉంటే... ప్రస్తుతం రూ.7 వేలుకు పడిపోయిందని అన్నారు. దీంతో రైతాంగం తీవ్రంగా దోపిడీ గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న బిజెపి, మాది రైతు ప్రభుత్వమని చెప్పుకుంటున్న వైసిపి జీడి సమస్య ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని చెప్పుకుంటున్న ప్రభుత్వం జీడి పిక్కలు ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. అభివృద్ధి కోసం గడపగడపకు వెళ్లి చెప్తున్నారు మంచిదే... మరి జీడిపిక్కలు ధర పడిపోతే ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. జీడి రైతులకు గిట్టుబాటు ధర లేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని అప్పుల పాలువుతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. కానీ, మత్స్య, పశుసంవర్ధకశాఖ మంత్రి అప్పలరాజు రైతులతో సమావేశం ఏర్పాటు చేసి గిట్టుబాటు ధర కోసం ప్రభుత్వంతో ఎందుకు చర్చించడం లేదని ప్రశ్నించారు. గిట్టుబాటు ధరపైన ఆర్‌బికెల కొనుగోలు కోసం చేస్తున్న పోరాటానికి కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాలన్ని అండగా ఉంటామని చెప్పారు. జీడి రైతుల న్యాయమైన పోరాటానికి ప్రజలంతా మద్దతు తెలియజేయాలని కోరారు. ఐదు నెలలుగా జీడి రైతులు గిట్టుబాటు ధర కావాలని ఆందోళన చేస్తుంటే... ఈ జిల్లాలో ఉండే మంత్రులకు గాని, శాసనసభ స్పీకర్‌కు గాని పట్టడం లేదని అన్నారు. కేరళ తరహాలో జీడి బోర్డు గాని, కార్పొరేషన్ గాని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక జీడి పిక్కలు కొనుగోలు చేసిన తర్వాతనే ప్రభుత్వం విదేశీ జీడిపిక్కల దిగుమతికి అనుమతించాలని డిమాండ్ చేశారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని జీడి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జీడి రైతులు ఒంటరిగా లేరని, పోరాటానికి జిల్లా వ్యాప్తంగా ఉద్యోగ, కార్మిక, కర్షక సంఘాలు మద్దతుగా ఉన్నారని అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు మాట్లాడుతూ జీడి రైతుల పోరాటంలో కార్మిక సంఘాలతో ప్రత్యక్షంగా పాల్గొంటామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ కె.నాగమణి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జి.సింహాచలం, మహేంద్ర తనయా రైతు సంఘం నాయకులు కొర్ల రామారావు, చౌదరి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పి.ప్రసాదరావు మత్స్యకార సంఘం జిల్లా కన్వీనర్ చింతపల్లి సూర్యనారాయణ, ఎఐకెఎంఎస్ కార్యదర్శి సురేష్‌కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డి.చందు, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న, ఎఐటియుసి నాయకులు చిక్కాల గోవిందరావు, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎం.ఆదినారాయణమూర్తి, రైతు సంఘం జిల్లా నాయకులు రామకృష్ణ, టి. భాస్కరరావు, రైతు కూలీ సంఘం నాయకులు కె.గురయ్య, ప్రగతిశీల కార్మిక సంఘం నాయకులు పురుషోత్తం, అభ్యుదయ రైతు సంఘం నాయకులు ఎం.జోగారావు, జీడి రైతు సంఘం నాయకులు కాంతారావు, శ్యామ్ పిస్టన్స్ యూనియన్ నాయకులు ఎన్.వి.రమణ, డోకలపాడు మాజీ సర్పంచ్ రామకృష్ణ, న్యాయవాది మైలుపల్లి పోలీసు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అజయ్ కుమార్

సమాజ నిర్మాణంలో

ఉపాధ్యాయుల పాత్ర కీలకం

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి- శ్రీకాకుళం

మొదటి గురువు తల్లి అని, భావితరాలకు ఉత్తమ స్థానం గురువుదేనని, సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. ఉపాధ్యాయు దినోత్సవం సందర్భంగా స్థానిక అంబేద్కర్ కళావేదికలో మంగళవారం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాలలు వేశారు. పురస్కార గ్రహీతలకు, ఉపాధ్యాయులకు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మట్టిని మలచి ఒక విగ్రహం చేసినట్లు పిల్లలను ఉత్తమ విద్యను అందించి వారు ఉన్నత స్థానానికి చేరుకునేలా తీర్చిదిదాలన్నారు. చిన్నతనంలో ఉపాధ్యాయులు చెప్పిన మాటలు నేటికీ మనకి గుర్తుంటాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు గౌరవం ఇస్తూ వారి నుండి మారంత నేర్చుకోవచ్చన్నారు. మనందరిలోనూ ఉపాధ్యాయులు ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా తనకు విద్యానభ్యసించిన గురువులకు జ్ఞప్తికి తెచ్చుకొన్నారు. ఉపాధ్యాయులు సర్వేపల్లి రాధాకృష్ణన్ అడుగుజాడల్లో నడవాలని, మీ వద్ద విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిదాలని ఆకాంక్షించారు. ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా మాట్లాడుతూ క్రమశిక్షణ, జ్ఞానం పెంపొందించి, లక్ష్యంపై వారికి స్పష్టమైన అవగాహన కలిగించి, వారిని కార్యసాధకులుగా తీర్చిదిద్దడంలో గురువుల పాత్ర వెలకట్టలేనిదని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఉప విద్యాశాఖధికారి తిరుమల చైతన్య తరగతిగది ప్రముఖ్యత వివరించారు. బలగ పాఠశాల విద్యార్థిని నందిని మాట్లాడుతూ ఉపాధ్యాయులను గౌరవిస్తే మనలో ఒక మంచి మార్పు వస్తుందన్నారు. అనంతరం 39 మంది ఉపాధ్యాయులకు దుశ్శాలువ కప్పి సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ముందుగా డాక్టర్ నీరజా సుబ్రమణ్య అధ్వర్యాన విద్యార్థినులు పలు నృత్యరూపకాలు ప్రదర్శించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా అభియాన్ ఎపిసి డాక్టర్ ఆర్.జయప్రకాష్, డిసిఇబి సెక్రెటరీ రాజేంద్రప్రసాద్, ఉప విద్యాశాఖధికారి పగడాలమ్మ పాల్గొన్నారు.

లక్ష్మణరావు మస్టారును సన్మానిస్తున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రారంభిస్తున్న స్పీకర్ సీతారాం

గ్రామ సచివాలయ వ్యవస్థ ఆదర్శం

శాసనసభ స్పీకర్ సీతారాం

ప్రజాశక్తి- పొందూరు

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని కృష్ణాపురంలో రూ.40 లక్షలతో నిర్మించిన సచివాలయ నూతన భవనం, రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. అలాగే రూ.20 లక్షలు గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో సిసి రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ పరిపాలనతో ప్రజానీకానికి చేదోడు వాదోడుగా నిలిచిందని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రతి గ్రామానికీ మౌలిక సదుపాయాల కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేశామని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు విస్తృతమైన సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.

ప్రజా సంక్షేమానికే గడప గడపకు మన ప్రభుత్వం

బూర్జ : ప్రజా సంక్షేమ విస్తరణలో సమతుల్యం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అని స్పీకర్ తమ్మినేని సీతారం అన్నారు. మంగళవారం బూర్జ మండలం అప్పల పట్నాయక్ పేట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న తమ్మినేని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహనరెడ్డి ఎంతో దఢసంకల్పంతో రాష్ట్రాభివద్ధి కోసం ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ప్రజాదరణ పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి నాగేశ్వరరావు, జడ్పిటిసి బేజ్జీ పురుపు రామారావు, మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్ర టిట్కో డైరెక్టర్ కండాపు గోవిందరావు, డిసిఎంఎస్ డైరెక్టర్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గుమ్మడి రాంబాబు, స్థానిక నాయకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

'గౌతు' పాలనలో శాశ్వత ప్రాజెక్టులేవీ?

మంత్రి డాక్టర్ అప్పలరాజు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

గౌతు కుటుంబం 60 ఏళ్ల పాలనలో ఉద్దానం ప్రాంతానికి ఒక్క శాశ్వత ప్రాజెక్ట్ అయినా తీసుకొచ్చారా అని రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మంగళవారం అక్కుపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ ఈ నాలుగేళ్ల కాలంలో ప్రగతిని చేసి చూపించామని అన్నారు. . కిడ్నీ బాధితుల కోసం ఇచ్చిన హామీ మేరకు నిర్మించిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సిఎం చేతుల మీదుగా ఈ నెలలోనే ప్రారంభిస్తారని ప్రకటించారు. నువ్వలరేవు-మంచినీళ్లపేట వద్ద జెట్టి స్థానంలో ఫిషింగ్ హార్బర్ డిజైన్ మార్చడం జరిగిందని, ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందన్నారు. రాష్ట్ర మంత్రిని పట్టుకొని పశువుల మంత్రి అంటూ హేళనగా మాట్లాడడం మీ రందరూ చూస్తున్నారని అన్నారు. సంస్కార హీనంగా మాట్లాడుతున్న గౌతు శిరీష అని పిలవబడే యార్లగడ్డ శిరీషకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రతినిధి పాలిన శ్రీనివాసరావు, ఎంపీపీ ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, వైసీపీ అధ్యక్షుడు పి. గురయ్యానాయుడు, కోఅప్పన్ మరడ భాస్కరరెడ్డి,సచివాలయ కోఆర్డినేటర్ వడ్డి కరుణాకర్, ఉప సర్పంచ్ కోడ సోమేశ్వరరావు, సర్పంచ్‌లు పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గడప గడపకు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్, ఎంపీటీసీలు గైర్హాజరు కావడం వైసిపిలోని లుకలుకలు బయట పడినట్టయిందని గుసగుసలు వినిపించాయి.

మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

పత్రికా ప్రకటన

పాస్ పోర్ట్ పోయింది. శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం, జాడుపూడి(RS) గ్రామానికి చెందిన గుడియ కృష్ణా సాహు S/o మాధవ సాహు పాస్ పోర్ట్ నంబర్ M0108568, E6330548 జాడుపూడి(RS) నుంచి కవిటి గ్రామానికి బైక్ మీద వెళ్తుండగా మార్గం మధ్యలో పడిపోయింది. ఎవరికైనా దొరికిన యెడల గుడియ కృష్ణా సాహు, గాని పోలీస్ స్టేషనికి గాని అప్పగించవల్సిందిగా విజ్ఞప్తి.

7269072438

THE HONOURABLE COURT OF THE SPECIAL OFFICER UNDER THE A.P.TENANCY ACT cum PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT SRIKAKULAM.
I.A.No. 701/2022 in A.T.C.No: 4/2014.

Between:
Khatiza Bugem (Died) and 3 others
--Petitioners / Petitioners
And:
Nemalapuri Chandrasekhar and 7 Others
--Respondents / Respondents
To,
Smt. Manne @ Vallurupalli Sowmya, W/o Vallurupalli Srinivas, R/at D.No.8/83/A/5/2, Scanda Enclave, Nizampeta,Hyderabad-500 072.

Take notice that the above ATC is posted for your notice and that you are hereby appear before the Honourable court of **THE SPECIAL OFFICER UNDER THE A.P.TENANCY ACT cum PRINCIPAL JUNIOR CIVIL JUDGE,** Srikakulam on **11.09.2023 at 10-30 A.M** personally or through Advocate. If you fails to appear the matter will be decide exparte.

VULLAKULA KRISHNA RAO
ADVOCATE FOR THE PLAINTIFF,
SRIKAKULAM.

THE HONOURABLE COURT OF THE SPECIAL OFFICER UNDER THE A.P.TENANCY ACT cum PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT SRIKAKULAM.
I.A.No. 702/2022 in A.T.C.No: 4/2014.

Between:
Khatiza Bugem (Died) and 3 others
--Petitioners / Petitioners
And:
Nemalapuri Chandrasekhar and 7 Others
--Respondents / Respondents
To,
Smt. Manne @ Vallurupalli Sowmya, W/o Vallurupalli Srinivas, R/at D.No.8/83/A/5/2, Scanda Enclave, Nizampeta,Hyderabad-500 072.

Take notice that the above ATC is posted for your notice and that you are hereby appear before the Honourable court of **THE SPECIAL OFFICER UNDER THE A.P.TENANCY ACT cum PRINCIPAL JUNIOR CIVIL JUDGE,** Srikakulam on **11.09.2023 at 10-30 A.M** personally or through Advocate. If you fails to appear the matter will be decide exparte.

VULLAKULA KRISHNA RAO
ADVOCATE FOR THE PLAINTIFF,
SRIKAKULAM.

THE HONOURABLE COURT OF THE SPECIAL OFFICER UNDER THE A.P.TENANCY ACT cum PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT SRIKAKULAM.
I.A.No. 703/2022 in A.T.C.No: 4/2014.

Between:
Khatiza Bugem (Died) and 3 others
--Petitioners / Petitioners
And:
Nemalapuri Chandrasekhar and 7 Others
--Respondents / Respondents
To,
Smt. Manne @ Vallurupalli Sowmya, W/o Vallurupalli Srinivas, R/at D.No.8/83/A/5/2, Scanda Enclave, Nizampeta,Hyderabad-500 072.

Take notice that the above ATC is posted for your notice and that you are hereby appear before the Honourable court of **THE SPECIAL OFFICER UNDER THE A.P.TENANCY ACT cum PRINCIPAL JUNIOR CIVIL JUDGE,** Srikakulam on **11.09.2023 at 10-30 A.M** personally or through Advocate. If you fails to appear the matter will be decide exparte.

VULLAKULA KRISHNA RAO
ADVOCATE FOR THE PLAINTIFF,
SRIKAKULAM.

మహారాజశ్రీ శ్రీకాకుళం అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో
IA.No. 102/2022 in O.S.No. 54/2004

Between:
కిల్లంశెట్టి పార్వతీశం
కిల్లంశెట్టి హరినారాయణ (Died)
..పిటీషనరు/వాది
మరియు:
పుప్పాల వెంకటరమణ వగైరాలు.
..రెస్పాన్డెంట్లు / ప్రతివాదులు
To,
R-2. Puppala Venkatamohana Rao, S/o Late Surya Rao, aged 71 years, Hindu, resident of Door No. 49-36- 16D, Near White Field School, NGOs Colony, Akkayyapalem, Visakhapatnam-16
R-9. Puppala Surendra Kumar, S/o Venkata Ramana Rao, aged about 46 years, Hindu, resident of Nanubala Street in Srikakulam Town and District.
R-11. Puppala Srividya D/o Venkatamohana Rao, aged about 33 years, Hindu, student, resident of Nanubala Street in Srikakulam Town and District.
R-12. Puppala Mamatha, D/o Venkata Mohana Rao, aged about 32 years, Hindu, student, resident of Nanubala Street in Srikakulam Town and District
R-13. Puppala Sagar, S/o Venkata Mohana Rao, aged about 30 years, Hindu, resident of Nanubala Street in Srikakulam Town and District.
R-15. Puppala Venugopala Rao, S/o Late Kameswara Rao, aged about 78 years, Hindu, employee, resident of Padmavathi nagar, Plot No. 32, Hyderabad.
R-18 Puppala Harikrishna, S/o Eswara Prasada Rao, aged about 45 years, Hindu, business, resident of Door No. 4-4-67, Nanubala Street, Srikakulam town and district.
R-22. Baratam Anusha, D/o Late Baratam Govinda Rajulu, aged about 32 years, resident of Door No. 12-62/A, Pedda Baratam Street in Srikakulam Town and District.

పిటిషనరు పై కోర్ట్‌లో పై నెంబరు ఫైనల్ డిక్రీ పిటిషను దాఖలు చేయగా సదరు పిటిషనులో మీరు రెస్పాన్డెంట్లు/ ప్రతివాదులు అయినందున కోర్ట్ వారు మీ యొక్క హాజరు నిమిత్తం **తే.11-09-2023దీ కు** శ్రీ కోర్టు వారు పై నెంబరు కేసు ను వాయిదా వేసినారు కావున పై తేది నాడు **ఉదయం 10-30 గం॥** లకు పై కోర్ట్ వారి ఎదుట మీరు స్వయం గాని వకీలు ద్వారా గాని హాజరు అయి మీకు గల ఆక్షేపణలు తెలియపరుచు కొనవలెను లేని యెడల మీ పరోక్షంగా తీర్మానించడమగునని ఇందుములముగ తెలియపరచడమైనది.

// శ్రీ కోర్ట్ వారి ఆర్డర్ మేరకు. //

ఎన్.వి. శేషగిరి రావు
అడ్వకేట్, శ్రీకాకుళం,
సెల్: 9440069414.

గురువులూ...అందుకోండి మా వందనాలు

- జిల్లాలో ఘనంగా గురుపూజోత్సవాలు
- సత్కారాలు, సన్మానాలతో సందడే సందడి
- పలు చోట్ల క్రీడా పోటీలు, పాల్గొన్న విద్యార్థులు

పొందూరు : రాధాకృష్ణ చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న స్పీకర్ సీతారాం

విద్యాశాఖ మంత్రి నుంచి పురస్కారం అందుకుంటున్న లక్ష్మణరావు

రాధాకృష్ణ చిత్రం వద్ద నివాళ్లర్పిస్తున్న శివాని ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది

సోంపేట : ఎంపిపి దాసును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఇచ్ఛాపురం : చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న రాజ్యలక్ష్మి


జలుమూరు : అవార్డును అందజేస్తున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

కోటబొమ్మాళి : చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న అచ్చెన్న

టెక్కలి : నృత్యం చేస్తున్న పేడాడ విద్యాసంస్థల విద్యార్థినులు

చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న విశాఖ స్కూల్ చైర్మన్ మధుసూదన్

ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఈశ్వరరావు

పొందూరు : రమణరావును సన్మానిస్తున్న గ్రామస్తులు

గురవంటే ఆది నుంచీ గౌరవమే. అందుకే గురువును బ్రహ్మ, విష్ణు, శివుడులతో పోల్చి తస్మై శ్రీ గురువేనమ: అని నిండైన మనసుతో పూజిస్తున్నారు. ఆ సంప్రదాయం ఇప్పటికీ కొనసాగుతోంది. ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటుంది. మంగళవారం గురుపూజోత్సవం సందర్భంగా జిల్లాలో పలు ప్రభుత్వ, ప్రయివేటు విద్యాలయాల్లో వేడుకగా జరిగాయి.

ప్రజాశక్తి- యంత్రాంగం

పొందూరు ప్రాథమికోన్నత పాఠశాలలో రాధాకృష్ణ చిత్రపటానికి శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి లోలుగు కాంతారావు, ఎంపిపి ప్రతినిధి కిల్లి నాగేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, ఎఎంసి చైర్మన్ బాడాన సునీల్‌కుమార్, వైసిపి మండల అధ్యక్షుడు పప్పల రమేష్‌కుమార్, మాజీ సర్పంచ్ గార వెంకటరమణ, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కిల్లాన సూర్యారావు, పొందూరు పట్టణ అధ్యక్షుడు గాడు నాగరాజు పాల్గొన్నారు.

మండలంలోని మలకాం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు మొగదాల రమణరావును గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిటిసి ప్రతినిధి వడగా మోహనరావు, మాజీ సర్పంచ్ జాడ అప్పలనాయుడు, విశ్రాంత ఇంజినీర్ విజయ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు బల్లి మురళీమోహన్, ఉపాధ్యాయులు పొందూరు అప్పారావు పాల్గొన్నారు.

ఎచ్చెర్లలోని శ్రీకాకుళం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయంలో డైరెక్టర్ ప్రొఫెసర్ జగదీశ్వరరావు రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఒఎస్‌డి సుధాకర్‌బాబు, పరిపాలన అధికారి ముని రామకృష్ణ, డీన్ మోహన్‌కృష్ణ చౌదరి, ఫైనాన్స్ ఆఫీసర్ ఆసిరినాయుడు, స్టూడెంట్ వెల్ఫేర్ డీన్ రవి పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్ మండలం గురజాడ విద్యాసంస్థలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి జి.ఆర్.రాధిక పాల్గొని విద్యార్థులందరూ రేపటి గురువులేనని అన్నారు. కార్యక్రమంలో విద్యాసంస్థల అధినేత జి.స్వామినాయుడు, డైరెక్టర్ జి.వి.సంయుక్త, ప్రిన్సిపాల్ డాక్టర్ పులఖండం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

టెక్కలి మండలం నౌపడ ఆర్‌ఎస్ వద్ద ఉన్న పేడాడ విద్యాసంస్థ చైర్మన్ పేడాడ పరమేశ్వరరావు రాధాకష్ణ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా కళాశాల పూర్వ అచార్యులు గిన్ని గణపతిరావుని సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దూసి ఆంధ్రాస్టాలిన్, బియిడి కళాశాల ప్రిన్సిపాల్ వి.బోగస్వామి, ప్రణవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ప్రమీలారాణి, శ్రీవిద్యా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రామపాత్రుని రామారావు, నర్తు కృష్ణారావు, పేడాడ సూర్యనారాయణ, కవిత, కుమారి, వెంకటరావు పాల్గొన్నారు.

టెక్కలిలోని రవీంద్రబారతి పాఠశాలలో రాధాకృష్ణ చిత్రపటానికి చైర్మన్ ఎం.ఎస్.మణి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మజ పాల్గొన్నారు.

స్థానిక ఆదర్శ పాఠశాలలో సర్వేపల్లి చిత్రపటానికి కరస్పాడెంట్ నౌపడ సింహచలం పూలమాలలు వేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి కె.సూర్యకుమారి, డైరెక్టర్ బగాది లక్ష్మి పాల్గొన్నారు.

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల్లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తెంబురు గోవిందమ్మ, ఒక్లాండ్ అంతర్జాతీయ పాఠశాల్లో ప్రిన్సిపాల్ మల్లా మధులత, బిఎస్‌జెఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో కరస్పాడెంట్ కోత మురళీధర్‌లు సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేశారు.

నందిగాం మండలం లఖిదాసుపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి విగ్రహానికి ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు బాలక రామారావు పూలమాలలు వేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంకిడి రామారావు, తులసీప్రసాద్, బెందాళం రత్నం, ప్రియదర్శిని, గోవిందరాజు, త్రినాథరావు పాల్గొన్నారు.

లావేరు శాఖాగ్రంథాలయంలో సర్వేపల్లి చిత్రపటానికి గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకులు ఎ.గడ్డియ్య పాల్గొన్నారు.

జలుమూరు మండలంలోని కరవంజ ఆదర్శ పాఠశాలలో 50 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిపి వాన గోపి, వైస్ ఎంపిపి తంగి మురళీకృష్ణ, వైసిపి పంచాయతీరాజ్ జిల్లా అధ్యక్షులు దామ మన్మథరావు, కరవంజ సర్పంచ్ జుత్తు నేతాజీ పాల్గొన్నారు.

ఎచ్చెర్లలోని శ్రీశివాని విద్యా సంస్థలో రాధాకృష్ణ చిత్రపటానికి ప్రిన్సిపాల్ డాక్టర్ వై.శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ్‌కిరణ్, వైస్ ప్రిన్సిపాల్, డాక్టర్ జి.టి.చంద్రశేఖర్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ సునీల్ కుమార్, సీనియర్ అధ్యాపకుడు డాక్టర్ బి.ప్రసాదరావు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి మండలం నిమ్మాడలో తన క్యాంప్ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు టిడిపి నాయకులతో కలిసి రాధాకష్ణ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో మండల పార్టీ బోయిన రమేష్, మాజీ ఎంపిపి వెలమల విజయలక్ష్మి కామేశ్వరరావు, రెడ్డి అప్పన్న, డోకి సుబ్రమణ్యం, కోరాడ గోవిందరావు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో రాధాకృష్ణ విగ్రహానికి ఎంపిపి ఉమామల్లేశ్వరరావు, ఎంపిడిఒ కె.ఫణీంద్రకుమార్, ఎంఇఒలు ఎస్.అప్పలరాజు, ఎల్.వి.ప్రతాప్, తహశీల్దార్ జామి ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి చిన్నబాడాం జిల్లా ఉన్నత పాఠశాలలో మంగళవారం గురుపూజోత్సవ సందర్భంగా గ్రీన్ ఆర్మీ ఆధ్వర్యంలో మొక్కలు, పూలతో గురువులను సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి దాశరధి మాట్లాడుతూ సమాజంలో ఉన్నత విలువలతో కూడిన విద్యార్థులు తయారవ్వడానికి గురువులు చాలా అవసరమని తెలియజేశారు. చిన్నబాడాం ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి మాట్లాడుతూ విద్యతోపాటు మానవతా విలువలు కూడా చాలా అవసరమని అన్నారు. సినీ నటులు అమ్మ రామకృష్ణ మాట్లాడుతూ మన ప్రథమ గురువు అమ్మ అయితే తరువాత విద్యాభివద్ధి నేర్పించే గురువులకు మనం ఎప్పుడూ రుణపడి ఉండాలని పాట రూపంలో అలపించారు. కార్యక్రమంలో గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ ,మాజీ కౌన్సిలర్ రోణంకి శాంతి కుమారి, గ్రీన్ ఆర్మీ సభ్యులు ఇరిగేషన్ శాఖ అధికారి పి.శ్రీనివాసరావు, బీసీ వెల్ఫేర్ అధికారి ఉపేంద్ర జగదీష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పలాస మండలంలోని, బ్రాహ్మణతర్ల హైస్కూల్‌లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కొర్ల వైకుంఠ రావు మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు ఉపాధ్యాయులు వివిధ క్రీడా పోటీలు నిర్వహించి, బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు కె.. వైకుంఠరావు ఆధ్వర్యంలో జరగగా, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కాశీబుగ్గ మండల విద్యా కేంద్రం ఆవరణలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకష్ణ విగ్రహానికి ఎంపిడిఒ ఎన్.రమేష్‌నాయుడు, ఎంఇఒలు శ్రీనివాసరావు, సత్యం పూల మాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సూపరింటెండెంట్ అనురాధ, సాయి కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రేమ్ చంద్, ఎంఐఎస్ కోఆర్డినేటర్ పి బాలరాజు పాల్గొన్నారు.. పలాస జూనియర్ కళాశాల కూడా నిర్వహించారు. అధ్యాపకులకు సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాడ వెంకట మోహన్, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సోంపేటలోని సంస్కార భారతి విద్యా సంస్థలు, ప్రభుత్వ మోడల్ స్కూల్‌లతోపాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంస్కార భారతి విద్యాసంస్థల్లో విద్యార్థులు ఉపాధ్యాయులకు పుష్పగుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. మోడల్ స్కూల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ డాక్టర్ దాసు, సర్పంచ్ నగిరి ప్రభావతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చిన్నాజీ వర్మను, ఉపాధ్యాయులను ఎంపీపీ దాసును దుశ్శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షుడు శ్రీనివాసరావు విశ్రాంత ఉపాధ్యాయులను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నగిరి ప్రభావతి, డాక్టర్ లక్ష్మీనారాయణ, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం నగరంలోని విశాఖ స్కూల్‌లో చైర్మన్ డాక్టర్ మధుసూదనరావు, ప్రధానోపాధ్యాయులు రామారావు, బ్యాంకర్స్ కాలనీలోని సాయి ప్రియదర్శిని ఎడ్యుకేషన్ సొసైటీలో డైరెక్టర్ డాక్టర్ మధుసూదన్ రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

కవిటి మండలంలోని పాఠశాలల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఎంపియుపి స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కల్యాణి ఆంగ్ల పాఠశాల, బివికె, ఎస్విజె, మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవ విశిష్టత, డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణ చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కీ.శే శమళ్ల అనిరుద్ధ్ మాస్టారి స్మారకార్థం ప్రతీ ఏటా ఇస్తున్న ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం ఈసారి విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు లోహిత్యాసు, కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు బి.అరుణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెందాలం మల్లేశ్వరరావు, ఎంపీటీసీ పూడి నీలాచలం, కో ఆప్షన్ మెంబర్ పాండవ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నందిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోని సర్వేపల్లి రాధాకష్ణ విగ్రహానికి రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ పూలమాలలు వేసి నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నడుపూరు శ్రీరామమూర్తి, పిఎసిఎస్ అధ్యక్షులు కుర్మాన బాలకష్ణారావు, వైస్ ఎపిపిలు సువ్వారి వసంత్ కుమార్, ఆర్. లక్ష్మీకాంతం, ప్రధానోపాధ్యాయులు హరిబాబు, ఎంపీటీసీ సభ్యులు, వైఎస్ఆర్సిపి నాయకుల పాల్గొన్నారు. ప్రధానంగా గ్రామంలో స్కూల్ భవనాలకు అవసరమైన స్థలాన్ని ఉచితంగా ఇవ్వడంతో పాటు వసతులను ఆయన సమకూర్చారని నూతన తెలిపారు. ఈ కార్యక్రమంలో కె నూతన ,కే నూకరాజు ,బాలి సూర్యనారాయణ, పి. చిరంజీవిరావు, ఎ.నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

నరసన్నపేట రవీంద్రభారతి నరసన్నపేట పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సర్వేపల్లి రాధాకష్ణ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాలల చైర్మన్ ఎంఎస్ మణి ఉపాధ్యాయులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులతో పాటు ప్రశంసా పత్రాలతో సత్కరించారు. ప్రిన్సిపాల్ ధర్మాన వాసుదేవరావు మాట్లాడారు. పాఠశాల యాజమాన్యం నిర్వహించిన ఆటపాటలలో ఉపాధ్యాయులు ఉల్లాసంగా గడిపారు.

ఇచ్ఛాపురంలో జ్ఞాన భారతి పాఠశాలల సర్వేపల్లి రాధాకష్ణన్ జయంతిని పురస్కరించుకొని 'పాఠశాల సెక్రటరీ సిఇఒ జోహార్ ఖాన్ చిత్రపటానికి పూల మాలనువేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. మున్సిపల్ చైర్పర్సన్ పిలకా రాజ్యలక్ష్మి, , మున్సిపల్ కౌన్సిల్ కో ఆప్షన్ సభ్యురాలు సయ్యద్ సుల్తాన్ పాల్గొన్నారు. శాంతి నికేతన్ విద్యా సంస్థల చైర్మన్ దక్కత కష్టమూర్తి రెడ్డి అధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు నిర్వహించారు.. ముఖ్య అతిథిగా ఎంపిడిఒ పాల్గొన్నారు. అదేవిధంగా స్వర్ణ భారతి విద్యా సంస్థల చైర్మన్ చాట్ల తులసీ దాస్ రెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు.. ప్రభుత్వా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ రోబిన్ కుమార్ పాడి అధ్వర్యంలో జరిగింది.

రణస్థలం మండలంలోని కొండ ములగాం ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పొట్నూరు శ్రీధర్ ఆధ్వర్యంలో తెలుగు ఉపాధ్యాయులు పి.కష్ణ సారథ్యంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. విద్యార్థులంతా మానవహారంగా ఏర్పడి స్కూల్ మైదానంలో హ్యాపీ టీచర్స్ డేగా బెలూన్స్‌తో కూర్చొని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపాల్ శ్రీదేవి మాట్లాడారు. క్రీడల్లో విజేతలకు పురస్కారాలతో, బహుమతులతో సత్కారించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెళియాపుట్టి మండలంలోని చాపర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రామరాజు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పి. రామరాజు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంఇఒలు 1 ఎస్ దేవేందర్ రావు, 2 ఎం. పద్మనాభ రావు, ప్రధానోపాధ్యాయులు గణపతి రావు, పి. శారద లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

రణస్థలం రూరల్ మండలంలోని బంటుపల్లి పంచాయతీలో ఉన్న ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ మూడో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఎన్ఇఆర్ స్కూల్ చైర్మన్ నడుకుదిటి ఈశ్వరరావు మాట్లాడారు. ఉపాధ్యాయులను దుశ్శాలువలతో ఘనంగా సత్కరించి, ఉత్తమ ఉపాధ్యాయులకు జ్ఞాపికలు అందించారు. పలు క్రీడల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ ఎన్.తేజబాబు, ప్రిన్సిపాల్ శ్రీదేవి మహంతి, వైస్ ప్రిన్సిపాల్ ఎన్. సుధీర్ కుమార్, స్కూల్ ప్రెసిడెంట్ రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత గొల్లపెల్లి లక్ష్మణ రావుకు అభినందనలు తెలిపారు..గురుపూజ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ చేతులమీదుగా ఆయన పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజా ప్రతినిధులు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పాలిన శ్రావణి, వైఎస్సార్‌సిపి జిల్లా ఉపాధ్యక్షులు పాలిన శ్రీనివాస రావు, వైఎస్సార్‌సిపి, మండల యువనేత పాలిన ఉమా మహేశ్వర రావు, , సర్పంచ్ రమ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు కె హరి బాబు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

ఆమదాలవలసలో జరిగిన గురుపూజోత్సవ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి గెడ్డాపు రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం ఎంపీడీవో ఎస్.వాసుదేవరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 టింగరాజు, ఉపాధ్యాయులు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరులోని విద్యా శాఖ అధికారి అక్కుపల్లి మహాత్మ జ్యోతిరావు పూలే వెనుకబడిన తరగతుల గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో డి . తులసి రావు పాల్గొన్నారు. పాల్గొన్నారు. మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఎంజెపి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎం. పాపారావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి బి. వెంకట రమణ, ఉపాధ్యాయుల పాల్గొన్నారు.

ఆమదాలవలసజూనియర్ కళాశాలలో జరిగిన గురుపూజోత్సవం కార్యమ్రంలో ప్రిన్సిపాల్ బి. శ్యామ్ సుందర రావు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ మూర్తి దుశ్శాలువలతో ఉపాధ్యాయులను సత్కరించారు.. అనంతరం రోటరీ క్లబ్ అధ్యక్షులు కె. సంజీవరావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు బులుసు పేరు శాస్త్రిని సన్మానించారు. ఎఇఒ జి. రాజేంద్ర ప్రసాద్‌ను కళాశాల ప్రిన్సిపల్ శ్యామసుందర్రావు సత్కరించారు. ఉపాధ్యాయులను ఘనంగా విద్యార్థినీ విద్యార్థులు సన్మానించారు.

ఉపాధ్యాయులను నియమించారు

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి- కవిటి

చదువు సాగేదెలా? అంటూ మంగళవారం ప్రజాశక్తిలో వచ్చిన కథనానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించారు. పాఠశాల వద్దకు చేరుకున్న ఎంఇఒ ధనుంజయ, మజ్జి డెప్యూటేషన్ పై ఇద్దరు ఒడియా ఉపాధ్యాయులను నియమించినట్టు తెలిపారు. మండలంలో ఒడియా ఉపాధ్యాయుల కొరత ఉందని, నెల రోజులు గడిచిన తరువాత వీరి స్థానంలో వేరే వారిని మార్చాల్సి ఉంటుందని అన్నారు. అంతకు ముందు పాఠశాల వద్దకు చేరుకున్న స్థానిక ఉషోదయ యువజన సంఘం సభ్యులు పాఠశాల పరిసరాలు పరిశీలించి హెచ్‌ఎం వరలక్ష్మితో మాట్లాడి సమస్యలు తెలుసున్నారు. ఇఒ వీరభద్రస్వామి పాఠశాల పరిసరాలు శుభ్రం చేయించి బ్లీచింగ్ చల్లించారు. స్థానిక ఎంపిటిసి పూడి నీలాచలం చేపల మార్కెట్ కు ఆనుకుని ప్రహరీ గోడ నిర్మించేలా మండల పరిషత్ నిధులు మంజూరు చేసేందుకు కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి ఆరింగి మధు, ఉషోదయ యువజన సంఘం అధ్యక్షుడు పాండవ శేఖర్, స్కూల్ కమిటీ చైర్మన్ షణ్ముఖరావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న సభ్యులు

పాఠశాల పరిసరాల్లో చల్లుతున్న బ్లీచింగ్

పథకాలు పక్కదారి పడితే చర్యలు

రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు కాంతారావు

ప్రజాశక్తి - పలాస

ప్రభుత్వం అందిస్తున్న ఆహార సంక్షేమ పథకాలపై ప్రత్యేక నిఘా పెట్టామని, రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు అన్నారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సూదికొండ అంగన్వాడీ కేంద్రం, కాశీబుగ్గ ప్రాంతంలో రెండు రేషన్ డిపోలు, కాశీబుగ్గ పౌర సరఫరాల గిడ్డంగి కేంద్రం, కాశీబుగ్గ ఉన్నత పాఠశాల, నీల్ కమల్ స్కూల్‌ను మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. సూదికొండ ప్రాంతంలో అంగన్వాడీ కేంద్రం పనితీరు బాగోలేదని, అడిగిన ప్రశ్నకు చెబుతున్న సమాధానానికి పొంతన లేదని అంగన్వాడీ కార్యకర్త పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాశీబుగ్గ పెంట రామరాజు ప్రభుత్వం నుంచి గోధుమ పిండి 16 బస్తాలు విడుదల చేసి అమ్మకాలు చేపట్టకుండా నిల్వ ఉంచడంతో పురుగులు పట్టాయి. దీనిపై ఉన్నతాధికారుల దష్టికి తీసుకువెళ్ళకుండా పారేశాడు. ఈ విషయం తనిఖీకి వచ్చిన అధికారులకు వివరించగా స్థానిక ఉన్నతాధికారులకు తెలియజేయకపోవడం మీ తప్పిదమని, అందుకు బాధ్యత వహించి ప్రభుత్వానికి డబ్బులు చెల్లించాలని ఆదేశించారు. కాశీబుగ్గ పౌరసరఫరాల గిడ్డంగి కేంద్రాన్ని పరిశీలించగా గిడ్డంగిలో ఉన్న సరుకులకు రికార్డులకు పొంతన లేకపోవడంతో గిడ్డంగి అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ చర్యలు తీసుకోవాలని స్థానిక ఉన్నతాధికారులకు ఆదేశించారు. కాశీబుగ్గ ఉన్నత పాఠశాల, నీల్ కమల్ స్కూల్ సందర్శించి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. భోజనం ఎలా ఉందో విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బి కాంతారావు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే రేషన్ సరుకులు ప్రజలకు అందకుండా, పక్కదారి పట్టకుండా ఉండేందుకే రాష్ట్రంలో రేషన్ డిపోలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ వసతి గహాలు, పౌరసరఫరాల గిడ్డంగి కేంద్రాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో తనిఖీలు చేసేందుకు ఐదు బందాలను వేశామని, ప్రతీ నెల ఒక్కొక్క నియోజకవర్గం సందర్శించి తనిఖీలు చేపట్టి చర్యలు చేపడుతున్నామన్నారు. జిల్లాలో ఇచ్ఛాపురం, పాతపట్నం నియోజకవర్గాల్లో ఇంకా తనిఖీలు చేయాల్సి ఉందన్నారు. ఆయనతోపాటు పౌరసరఫరాల శాఖ డిఎం శ్రీనివాసరావు, డిఎస్ఓ వెంకట రమణ, పలాస పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దార్ రవి కుమార్, ఐసిడిఎస్ అధికారులు, కొలతలు తూనికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డిపో డీలర్‌తో మాట్లాడుతున్న కాంతారావు

ఇసుక అక్రమ తరలింపు నిలిపివేయాలి

కొత్తూరు : మండలంలోని నివగాం, ఆకులతంపర ఇసుక ర్యాంపులు నుంచి ఇసుక అక్రమ తరలింపు నిలిపివేయాలని సిపిఎం జిల్లా కమీటీ సభ్యులు సిర్ల ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇసుక.తరలింపునకు రెవిన్యూ అధికారులు.ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని.తెలిపేరన్నారు. కోట్లాది.రూపాయలు విలువైన ఇసుకను దోచుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇసుకను.ఇష్టానుసారంగా యంత్రాలు ద్వారా తవ్వకాలు చేసి తరలిస్తుంటే. భూగర్భజలాలు అడుగంటి పోయి సాగు నీరు, తాగునీరుకు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకుంటుదన్నారు. ఇసుకను భారీ.వాహనాలు ద్వారా తరలించటంతో నివగాం నుంచి గులుమూరు వరకు రహదారి. ఛిద్రమైనరదని ఆవేదన వ్యక్తం చేశారు..జిల్లా కలెక్టర్, మైన్స్ అధికారులు,ౌ రెవిన్యూ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని, లేదంటే ప్రజా ఉద్యమాలు ద్వారా ఆందోళన చేపడతామన్నారు.

హెచ్‌ఆర్‌ఎం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కుమార్ నాయక్

పలాస: హ్యూమన్ రైట్స్ మిషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డాక్టర్ కుమార్ నాయక్ ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం విజయవాడ ప్రెస్ క్లబ్ ఆవరణలో జరిగిన సమావేశంలో హ్యూమన్ రైట్స్ మిషన్ నేషనల్ వైస్ చైర్మన్ జిఎస్ కుమార్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. ఈయన పదవీ కాలం రెండేళ్లపాటు సెప్టెంబర్ 2023 నుంచి సెప్టెంబర్ 2025 వరకు కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ మిషన్.. రాష్ట్ర అధ్యక్షులు సైక్ బాజీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు జి.మేఘల దేవి, రాష్ట్ర కార్యదర్శి ఎల్ఆర్ కష్ణ బాబు రాష్ట్ర కోశాధికారి జి. కోటేశ్వరరావు పాల్గొన్నారు. పలాస కాశీబుగ్గకు చెందిన డాక్టర్ కుమార్ నాయక్ హ్యూమన్ రైట్స్‌లో పదవి లభించడం పట్ల రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్. అప్పారావు, జన జాగతి సంస్థ వ్యవస్థాపకులు టి. కృష్ణమూర్తి లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి టి.మాధవరావు, సిక్కోలు జానపద కళావేదిక అధ్యక్షులు రాపాక ధనరాజు, ఉద్దానం సాహితీ సాంస్కృతిక వేదిక అధ్యక్షులు లండ రుద్రమూర్తి, జీడి రైతుల సాధన సమితి కార్యదర్శి కుత్తుం వినోద్, ఎపి జానపద కళాకారుల సంఘం కార్యదర్శి పత్రి తాతారావు, ఒడియా కళాకారుల మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ తిరుపతిరావులు హర్షం వ్యక్తం చేశారు.

నియామక పత్రం అందుకుంటున్న కుమార్ నాయక్

అవినీతి ఆరోపణలపై చంద్రబాబు నోరు విప్పాలి

ఆమదాలవలస : అవినీతి ఆరోపణలకు సంబంధించి చంద్రబాబు ఆదాయ పన్ను శాఖ అధికారులకు లేఖలు రాయడం కాదని, ప్రజలకి సమాధానం చెప్పాలని ముఖ్యంగా ఆయనను నమ్మిన అమరావతి ప్రజలకి సమాధానం చెప్పాలని వైఎస్‌ఆర్‌సిపి ప్రచార విభాగం జోనల్ ఇన్చార్జి చింతాడ రవికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని బొడ్డేపల్లిపేటలో నున్న జగనన్న ప్రజాసేవ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో 2014 - 2019 మధ్య అమరావతి రాజధాని పేరుతో ప్రజలనే కాకుండా ముఖ్యంగా నమ్మి భూములు ఇచ్చిన అమరావతి రైతులను కూడా మోసం చేశాడని అన్నారు. రాజధాని ప్రాంతంలో భవనాల నిర్మాణం కోసం సుమారు వేల కోట్లు పైచిలుకు కాంట్రాక్టులు పొందిన షాపూర్ పల్లోంజీ సంస్థకి మధ్యవర్తిగా వ్యవహరించిన చంద్రబాబు వ్యక్తిగత సహాయకుడు శ్రీనివాస్, మనోజ్ ద్వారా సంస్థ ప్రతినిధులు వాసుదేవ్, పార్థసానికి సుమారు రూ.250 కోట్లు ఎన్నికల ఖర్చు కింద సర్దుబాటు చేయాలని చంద్రబాబు చెప్పినట్టు ఆధారాలు దొరికాయన్నారు. ఇవే కాకుండా మిగతా కాంట్రాక్టర్ల ద్వారా కూడా ఇదే తరహాలో బ్లాక్ మనీ సష్టించి సింగపూర్, ఇతర దేశాలకు తన రహస్య మిత్రులు ద్వారా చేరవేయించి అక్కడ నుంచి డొల్ల కంపెనీల ద్వారా పెట్టుబడులు పెడుతున్నట్టుగా ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. ఇలాంటి మోసం చేయడం ద్వారా చంద్రబాబు మనిషి సింగపూర్ మంత్రి ఈశ్వరన్‌ను అక్కడి సింగపూర్ ప్రభుత్వం అరెస్టు చేసిందని అన్నారు. ఈశ్వరరావు, ఈశ్వరరావు, పైడి రామారావు, భాస్కరరావు, రాఘవేంద్ర పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చింతాడ రవి

నేడు నూతన పింఛన్ల పంపిణీ

పొందూరు : ఎంపిడిఒ కార్యాలయం ఆవరణంలో కొత్తగా మంజూరైన పింఛన్లను బుధవారం శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం పంపిణీ చేయనున్నట్లు ఎంపిపి కిల్లి ఉషారాణి ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన 235 మంది లబ్ధిదారులకు కొత్తగా పింఛన్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమానికి మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొవాలని కోరారు.

ఉషారాణి, ఎంపిపి

రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల

ఆమదాలవలస : శ్రీకాకుళం-ఆమదాలవలస రోడ్డు విస్తరణలో భాగంగా ఈ నెల 7న రాగోలులో విద్యుత్ లైన్లను మార్పు చేస్తున్నామని, ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నామని విద్యుత్‌శాఖఖిఇ ఎస్.బయ్యన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. రావిపాడు, కొత్తరోడ్డు, అక్కివరం, తోటాడ, గూడెం, వాకలవలస, లంకాం తదితర గ్రామాల్లోకు విద్యుత్ సరఫరాల నిలుపుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు.

18 తీర్మానాలు ఆమోదం

ప్రజాశక్తి- పర్లాకిమిడి

సంవత్సర కాలం పోరాడి, 750 మంది ప్రాణాలు అర్పించి రైతు వ్యతిరేక, ప్రజావ్యతిరేక మూడు నల్ల చట్టాలను రద్దు చేసుకొన్నామని, ఇంకా చాలా సమస్యలున్నాయని, ఇవికాక కార్మికుల సమస్యలు, ఆదివాసుల సమస్యలపై కూడా పోరాటం చేయాల్సిన అవసరముందని వక్తలు ఉద్బోధించారు. సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర సమావేశం సోమవారం భువనేశ్వర్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆనంద్ అన్నన్(అఖిల భారత కిసాన్ సభ), శంకర్ ఘోష్ (ఏ.ఐ.కె.ఎం.ఎం.ఎస్.), పరమీంద్ర సింగ్ (ఏ. ఐ. కె. ఎం. ఎస్.), ప్రఫుల్ల సామంతరాయ్, అశోక్ ప్రధాన (పశ్చిమ ఒడిశా కషక సమన్వయ కమిటీ), బాలచంద్ర సడంగి (ఎఐ.కెఎం ఎస్), సరోజ్ మహంతి, విజయలక్ష్మి మహంతి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మీరు మాట్లాడుతూ మణిపూర్ సంఘటనపై నవీన్ పట్నాయక్ నోరెత్తకపోవటం బిజె.ఎ., బి.జెపి.ల మధ్య సంబంధాలను బట్టబయలు చేస్తుందని ప్రఫుల్ల సామంత రాయ్ ఆరోపించారు. ఈ సమావేశంలో 18 డిమాండ్లతో కూడిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

'కుమార్ ఆశయాలు కొనసాగిద్దాం'

ప్రజాశక్తి - పలాస

నూతన రాజ్యాన్ని కలగంటు, అసమానతలు లేని సమాజం ఏర్పడాలని పోరాడిన కుమారన్ను బూటక ఎన్ కౌంటర్లో అమరుడయ్యారని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు అన్నారు. మంగళవారం పలాసలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో కుమార్ 25వ వర్ధంతి సందర్భంగా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదస్సుకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర సహాయ కార్యదర్శి చిట్టి, వెంకటేశ్వర్లు హాజరుకానున్నారని తెలిపారు. సెప్టెంబర్ 11వ తేదీన పార్టీ కార్యాలయం పలాసలో జరిగే సదస్సు జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అమరవీరులకు నివాళులర్పించడం అంటే ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి పోరాట కర్తవ్యాలు రూపొందించుకోవడమేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా కన్వీనర్ జుత్తు వీరాస్వామి, ఎఐకెఎంఎస్ జిల్లా నాయకులు బైరి కూర్మారావు, మామిడి భీమారావు అరుణోదయ జిల్లా కార్యదర్శి కె సోమేశ్వరరావు పిఒడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు బతకల ఈశ్వరమ్మ, జిల్లా నాయకులు సరస్వతి కె. సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

ప్రజాశక్తి - మందస

రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని, వాటిని మానుకోవాలని టిడిపి మండల అధ్యక్షుడు బావన దుర్యోధన హితవు పలికారు. మందస మండలం హరిపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి అప్పలరాజు సువర్ణ పురం పంచాయతీ గుడ్డిభద్ర, కొండలోగాం పంచాయతీ కొయ్యాడు వీధి,గోపిటురు గ్రామాల్లో వైసిపి అసంతృప్త కార్యకర్తలకు కండువాలు వేసి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు వైసీపీలో చేరారని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. దమ్ముంటే వాళ్లు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అయితే వారి సభ్యత్వ కార్డులు, పేర్లు వెల్లడించాలని తెలిపారు. మంత్రి హోదాలో ఉండి చిల్లర చేష్టలు మంచివి కావని, మండల ప్రజలు అన్ని గమనిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.. సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి దాసరి తాతారావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు, ప్రధాన కార్యదర్శి లబ్బ రుద్రయ్య, తెలుగు యువత అధ్యక్షుడు నవీన్ కుమార్, యూనిట్ ఇంచార్జి బైరిశెట్టి గున్నయ్య, జోటియా హరికృష్ణ, చౌదరి మురళి, మండల లచ్చయ్య, తలగాన రాజశేఖర్, బత్తిన కృష్ణారావు, పాలిన తాతారావు, మల్లేన జనార్ధన, పత్రి లక్ష్మణరావు పాల్గొన్నారు.

పంటల నమోదు వేగవంతం

ప్రజాశక్తి - మెళియాపుట్టి

ఖరీఫ్ 2023 సంవత్సరంలో పండిస్తున్న పంటలకు ప్రతి ఒక్క రైతుకీ విధిగా పంట నమోదు చేయాలని గ్రామ వ్యవసాయ సహాయకులకు గ్రామ రెవెన్యూ అధికారులకు తహసీల్దార్ పి . సరోజిని ఆదేశించారు. వసుంధర గ్రామంలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న పంట నమోదు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో క్షేత్రస్థాయి సమస్యలపై చర్చించాలని, వ్యవసాయ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సెప్టెంబర్ 15వ తేదీలోగా పంట నమోదుతో పాటు రైతులు బయోమెట్రిక్ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి రైతు సోదరులు విధిగా మీ మీ గ్రామాల్లో వ్యవసాయ సహాయకులు గ్రామ రెవెన్యూ అధికారులను సంప్రదించి పంట నమోదు చేయించుకోవాలని కోరారు. పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే డాక్టర్ వైఎస్సార్ ఉచిత పంటల బీమా పంట నష్టపరిహారం కనీసం మద్దతు ధరకి ధాన్యం అమ్ముకోవడం, సున్నా వడ్డీ పంట రుణాలు వర్తిస్తాయని తెలియజేశారు.

సైకిల్ షెడ్ ప్రారంభం

కొత్తూరు : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మదనపురం గ్రామానికి చెందిన విశ్వనాథం అన్నపూర్ణమ్మల జ్ఞాపకార్థం సర్పంచ్ కొంచడ వెంకట రమణయ్య విద్యార్థుల కోసం సుమారు రూ. 2 లక్షలతో నిర్మించిన సైకిల్ షెడ్డును మంగళవారం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్.వేణుగోపాలరావు, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు వై.గోపాల్ దాస్ నాయుడులు చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఇక్కడ పని చేసి బదిలీపై వెళ్లిన సింహాద్రి, సూర్యకుమారి, లావణ్య కుమారి, వడ్డీ.శ్రీను, మటం వెంకట్రావు, పిజి శ్రీనివాస్‌లను శాలువా కప్పి సన్మానించారు. సైకిల్ షెడ్డు దాత వెంకటరమణయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బండారు రవి కుమార్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.గోవిందరావు, ఎస్.ఐ. యమ.గోవింద్, టి.ఆదినారాయణ, బి.శ్రీరాములు అధ్యాపకులు పాల్గొన్నారు. పారాపురం గ్రామంలోని ఎంపిపి స్కూల్లో సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహదాత యాండవ రవికుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

'ఆఫ్‌షోర్'కు అప్పయ్యదొర పేరు

పశుసంవర్ధకశాఖ మంత్రి అప్పలరాజు

ప్రజాశక్తి- పలాస

పంట భూములకు సాగునీరు అందించి ఈ ప్రాంతమంతా సస్యశ్యామలంగా మార్చేందుకు ఆఫ్‌షోర్ రిజర్వాయరు నిర్మాణానికి అప్పయ్య దొర కృషి చేశారని, త్వరలో ఆఫ్‌షోర్ రిజర్వాయరు పూర్తిచేసి అప్పయ్యదొర నామకరణం చేస్తామని మత్స్య, పశుసంవర్ధకశాఖ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. కాశీబుగ్గలో కుటుంబ సభ్యులు ఆధ్వర్యాన మాజీ ఎంపీ హనుమంతు అప్పయ్యదొర పదో వర్ధంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. ముందుగా దొర విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పలాస, టెక్కలి నియోజకవర్గం ప్రజల ఉన్నతి కోసం ఆలోచించే వ్యక్తి దొర అని కొనియాడారు. ఎంతో మందికి రాజకీయ గురువుగా, న్యాయవాదిగా ఆయన ఎంతటి నిబద్ధత చూపారో రాజకీయ నాయకుడిగా అంతే నిబద్ధతతో పనిచేశారన్నారు. మాజీ ఎమ్మెల్యే గౌతు శ్యామసుందర శివాజీ గడ్డం దీక్ష చేసి గెడ్డాలు పెంచారే తప్ప ఆఫ్‌షోర్ పూర్తిచేయలేక పోయారని అన్నారు. వంశధార ప్రాజెక్టులో భాగంగా టెక్కలి నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేయడం వల్లే శివారు భూములకు సాగునీరు

మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

అందించలేక పోయామన్నారు. ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు సమయంలో గౌతు శివాజీ మౌన నిద్రలో ఉండడం వల్లే పలాస, వజ్రపుకొత్తూరు మండలాల రైతులకు సాగునీరు అందడం లేదన్నారు. దొర కాశీబుగ్గ బెండి గేటు వద్ద రైల్వే ఫ్లైఓవర్ వంతెనలు రూపకల్పనకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో హనుమంతు వెంకటరావు దొర, రంగారావు మాస్టారు, విజయ్‌కుమార్ దొర, రామ్మోహన్ దొర (బుజ్జి మాస్టారు), పలాస-కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఎఎంసి చైర్మన్ పి.వి.సతీష్‌కుమార్, వైస్ చైర్మన్లు మీసాల సురేష్‌బాబు, బోర బుజ్జి, జిల్లా ఉపాధ్యక్షుడు పాలిన శ్రీనివాసరావు, మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, ఆస్పత్రి అభివృద్ధికమిటీ చైర్మన్ భవానీశంకర్, వాణిజ్య విభాగం అధ్యక్షులు బెల్లాల శ్రీనివాసరావు, ఎంపిపి ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, మండలం అధ్యక్షులు పైల వెంకటరావు చిట్టి పాల్గొన్నారు.

పలాస మండలం లక్ష్మీపురం టోల్ గేట్ సమీపంలో మాజీ ఎంపీ హనుమంతు అప్పయ్య దొర విగ్రహం వద్ద మంగళవారం పదో వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా అప్పయ్య దొర విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు డాక్టర్ వి.దుర్గారావు, అప్పయ్య దొర అనుచరులు, అభిమానులు పాల్గొన్నారు.

నందిగాం : టెక్కలి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే హనుమంతు అప్పయ్య దొర వర్ధంతి కార్యక్రమం నందిగాం మండల పరిషత్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఎంపిపి నడుపూరు శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ టెక్కలి నియోజకవర్గ వైఎస్‌ఆర్‌సిపి ఇన్చార్జ్ దువ్వాడ వాణిలు అప్పయ్యదొర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, బాలక మధుసూదనరావు, వైస్ ఎంపీపీ ఆర్ లక్ష్మీకాంతం, మాజీ ఎంపీపీలు ఎర్ర చక్రవర్తి, ధర్మారావు మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు యాదవ్ మండలంలోని పలువురు నాయకులు, సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు,, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

తాగునీటి కుళాయి ప్రారంభం

ప్రజాశక్తి- లావేరు

మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ జలజీవన్ మిషన్‌లో భాగంగా నేతేరు రూ.30.90 లక్షలతో, నేదురుపేటలో రూ.20.35 లక్షల వ్యయంతో ఇంటింటికీ తాగునీటి కుళాయిని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ మంగళవారం ప్రారంభించారు. అలాగే నూతనంగా మంజూరైన పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జెడ్‌పిటిసి మీసాల సీతంనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు దన్నాన రాజినాయుడు, జెసిఎస్ ఇన్చార్జి మీసాల శ్రీనివాసరావు, సర్పంచ్ కొల్లి యల్లమ్మ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి

కవిటి: గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని రాజపురం పిహెచ్‌సి వైద్యుడు శశిధర్ అన్నారు. గ్రామంలో జ్వరాలు వస్తున్నాయన్న సర్పంచ్ సమాచారం మేరకు మండలంలోని వి.జల్లుపుట్టుగలో ముందస్తు వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరంలో రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బెందాళం కిరణకుమారి, బెందాళం జయప్రకాష్ నారాయణ, ఎఎ అభిమన్యు సోయి, కేశవరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కిడ్నీ బాధితురాలికి నిలిచిన పింఛను

వజ్రపుకొత్తూరు : డయాలసిస్ చేయించుకొనే కిడ్నీ బాధితులకు ప్రభుత్వం ప్రతి నెల రూ. 10 వేలు పింఛన్ ఇచ్చి ఆదుకుంటుంది. కష్టకాలంలో కిడ్నీ బాధితులకు ప్రభుత్వం అందించే పింఛన్ భరోసాగా ఉంటోంది. మండలంలోని పూడి జగన్నాథపురం గ్రామానికి చెందిన బచ్చల అప్పలమ్మ కిడ్నీ వ్యాధితో బాధ పడుతోంది. ఈ ఏడాది మార్చిలో వైద్య పరీక్షలు చేయించుకుంటే డయాలసిస్ చేయించుకోవాలని వైద్యులు సూచించారు. అప్పటి నుంచి డయాలసిస్ చేయించుకుంటోంది. ఈ ఏడాది జూలైలో కిడ్నీ బాధిత పింఛన్ మంజూరైంది. జూలై, ఆగస్టు నెలలో రెండు పర్యాయాలు పింఛన్ అందుకున్నట్లు చెప్పారు. ఈ నెల నుంచి పింఛన్ నిలిచిపోవడంతో డయాలసిస్ చేయించుకోవడానిక ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. భర్త నీలయ్య రెండేళ్ల కిందట మతి చెందారు. నిలిచిపోయిన కిడ్నీ రోగుల పింఛన్ పునరుద్ధరించి ఆదుకోవాలని బాధితురాలు అప్పలమ్మ కోరారు.

ఘనంగా శ్రీను పుట్టినరోజు వేడుకలు

జి.సిగడాం : స్థానిక మండల కేంద్రంలో వైఎస్‌ఆర్‌సిపి అధ్యక్షుడు బూరాడ వెంకటరమణ ఆధ్వర్యంలో విజయనగరం జడ్పీ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల నాయకులు కేక్ కట్ చేశారు. చిన్న శ్రీను మన మండలానికి, పార్టీకి వలు సేవలందించారని కొనియాడారు. ఈ వ్యవసాయ చైర్మన్ మక్క వెంకట సాయి, నక్క ప్రసాద్, బత్తుల నాని, సాకేటి నాగరాజు, ఆబోతులు జగన్నాథం, సన్యాసిరావు, రంగారావు పాల్గొన్నారు.

విగ్రహాల ఆవిష్కరణ

సోంపేట మండలంలోని ఎర్రముక్కం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం వివేకానందుడు, రాధాకృష్ణ, సరస్వతి విగ్రహాలను ఆవిష్కరించారు. గ్రామానికి చెందిన బైపల్లి తాతారావు జ్ఞాపకార్ధంగా ఆతడి కుటుంబ సభ్యులు ఈ విగ్రహాలను ఏర్పాటు చేశారు. వీటిని గురుపూజోత్సవం సందర్భంగా ఆవిష్కరించారు. హెచ్‌ఎం రాజేశ్వరి, సర్పంచ్ ఈశ్వరి, ఎంఈవోలు ఎస్ జోగారు, జి కృష్ణంరాజుతోపాటు కూర్మారావు, కృష్ణమూర్తి, స్వప్న, దేవి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమ పథకాలపై అవగాహన

కార్మికులతో మాట్లాడుతున్న రాధాకుమారి

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

సంఘటిత రంగ కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ పథకాలు, బీమా సౌకర్యాలు, నమోదు చేసుకునే విధానాలపై అవగాహన కలిగి ఉండాలని టెక్కలి లేబర్ అసిస్టెంట్ అధికారి ఆర్.రాధాకుమారి అన్నారు. స్థానిక జనియర్ సివిల్ జడ్జి ఆదేశాలు మేరకు మంగళవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో న్యాయవాదులు నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదేళ్లకు ఒకసారి రూ.60 నమోదు చేసుకుంటే... ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చన్నారు. మహిళా కార్మికులకు ప్రసూతి సమయంలో పొందే సహాయ సహకారాలను వివరించారు. ప్రధాన మంత్రి పింఛను పథకాన్ని సద్వినియోగం చేశారు. అసంఘటిత రంగ కార్మికులుగా ఉండడానికి సంబంధించిన నమోదు, ఇతర ఫారాలను కార్మికులకు అందించారు. అనంతరం సీనియర్ పంచిరెడ్డి అర్జునరావు ఉచిత న్యాయ సహాయ అవకాశాలను, అర్హతలను కార్మికులకు వివరించారు. సమాజంలో పౌరులు అందరూ సమన్యాయం పొందేవిధంగా మన రాజ్యాంగంలో రాసుకున్నామని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ నెల 9న జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నామని, అందులో కోర్టులో పెండింగ్‌లో గల సివిల్, క్రిమినల్, ముందస్తు వ్యాజ్యాలను కూడా రాజీ మార్గం ద్వారా పరిష్కరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకుల ఈశ్వరరావు పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పట్టవా?

ప్రజాశక్తి - పలాస

ఖరీఫ్ ప్రారంభమై నెలలు గడుస్తున్నా శివారు భూములకు సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మంత్రి సీదిరి అప్పలరాజు ఎందుకు మౌనం వహిస్తున్నారని జనసేన నాయకులు డాక్టర్ వి దుర్గారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈయన గతంలో చేసిన ఫిర్యాదు మేరకు మండలంలోని టెక్కలిపట్నం నుంచి నందిగాం మండలం కణితూరు వరకు వంశధార అధికారులతో ఆయన వంశధార కాలువను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా వంశధార నీరు పలాస, వజ్రపుకొత్తూరు మండలాలకు అందడం లేదన్నారు. వంశధార పై ఆధారపడి చాలా ఎకరాలు ఉన్నప్పటికీ సకాలంలో సాగునీరు అందక పోవడంతో ఊబాలు విడిచి పెట్టి ఎదలు వేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

అధికారులతో వంశధార కాలువను పరిశీలించిన దుర్గారావు

వంశధార కాలువ ఆధునీకరణ చేపట్టేందుకు వైసిపి ప్రభుత్వం ఒక్క రూపాయి నిధులు మంజూరు చేయలేదన్నారు. వైసిపి నాయకులు మాటలు కోటలు దాటుతున్నా క్షేత్ర స్థాయిలో పనులకు నోచుకోవడం లేదన్నారు.. శివారు భూములకు సాగునీరు అందించాలని వంశధార సూపరింటెండెంట్‌ను అభ్యర్థించారు. ట్రాన్స్‌పోర్ట్ బంద డిఇలు వెంకట్ కృష్ణ, భవానీశంకర్, భీమారావు, సహాయక కార్యనిర్వాహక ఇంజినీర్లు తమ్మినాన రాజశేఖర్, మీనాక్షి, సహాయక ఇంజినీర్లు సింహాచలం, శివాజీ ఎడమ కాలువను పరిశీలించారు.

పోలింగ్ కేంద్రాల లోకేషన్ మార్పునకు ప్రతిపాదన

ప్రజాశక్తి - ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం నియోజకవర్గ పరిధిలో తొమ్మిది పోలింగ్ కేంద్రాల లోకేషన్ మార్పునకు ప్రతిపాదన చేశామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి సుమబాల తెలిపారు. స్థానిక రెవెన్యు కార్యాలయంలో మంగళవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఐదు పోలింగ్ కేంద్రాల పేర్లు మార్పునకు ప్రతిపాదన చేశారు.. ఓటర్ల జాబితా సవరణపై చర్చలు జరిపారు..ఈ కార్యక్రమంలో ఎన్నికల డిటి.శ్రీహరి, తహసిల్దార్ గురుప్రసాద్, రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రకాష్ రావు పట్నాయక్, కాళ్ల ధర్మా రావు, కాళ్ల జయదేవ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఆదిశేషుకు అభినందనలు

టెక్కలి : టెక్కలి బాలికోన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పి.ఆదిశేషుకి జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు. వార్డు అందుకో వడంపై వ్యాయామ ఉపాధ్యాయుల మండల సంఘం అభినందించారు. మహిళా వ్యాయామ ఉపాధ్యాయులు అవార్డుకు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. అభినందించిన వారిలో బాడాన నారాయణరావు, లక్ష్మణరాజా, కుప్పిలి ప్రకాష్, నాగళ్ల రమేష్, గజలారపు శ్రీనివాసరావు, కె.కె.రామిరెడ్డి, కావల రఘునాథరావు, యాగాటి త్రినాథరావు, యరపత్ని వెంకటరమణ, అలివేణి, పాండవుల జగదీష్, జగ్గమ్మ ఉన్నారు.

'నాడు-నేడు' పనుల పరిశీలన

ప్రజాశక్తి -సోంపేట

మండలంలోని పలాసపురం ఉన్నత పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను స్థానిక జడ్పిటిసి తడక యశోద, సర్పంచ్ జోగారావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్లాబ్ పనులను జడ్పిటిసి యశోద ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎంబి హరికృష్ణ, విద్య కమిటీ చైర్మన్ ఈశ్వరి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.